

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 17 | నవంబర్ | 2025 | పేజీలు : 15


### భక్తుల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా

# అభివృద్ధి కార్యక్రమాలు

**అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేయడానికి కృషి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



తాడ్వాయి నవంబర్ 16మేజర్ న్యూస్ సూర్య : వచ్చే ఏడాది జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల విషయంలో అనుకున్న సమయంలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని, భక్తుల మనోభావాలు దెబ్బ మిగతా 6లో..



### విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి

# క్రీడా పాఠశాలల ఏర్పాటు

**రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**హన్మకొండ లోని జేఎన్ఎస్‌లో స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి**

**టోక్యో లో పారాలింపిక్స్ 2025 లో షూటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ శ్రీకాంత్ కు రూ.కోటి 40 లక్షల నజరానా**

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 16 మేజర్ న్యూస్: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఆదివారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ను వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, సాట్స్ ఎం.డి సోనీ బాలా దేవి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, కార్పొరేషన్ చైర్మన్లు బొర్రా జ్ఞానేశ్వర్ మిగతా 2లో..

---

## గత 15 రోజుల నుండి ఏకలవ్య పాఠశాలలో ఉప్పు కారంతో కూడిన భోజనం పెడుతున్న సిబ్బంది, కడుపులో మంటతో పిల్లలు అవస్థలు





4 లో

# ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం


**పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

వరంగల్ లీగల్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లోని చింతల్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ కు మిగతా 8లో..



## కాళేశ్వరాలయంలో నేడు నందీశ్వరుడికి అభిషేకం

**భారీగా తరలిరానున్న భక్తులు**



3 లో

## విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి

# క్రీడా పాఠశాలల ఏర్పాటు






మొదటి పేజీ తరువాయి..

ముదిరాజ్, మెట్టు సాయి కుమార్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా పాఠశాలలో క్రీడ పరికరాలతో పాటు, అక్కడ కల్పించిన సదుపాయాలను మంత్రి, ఎమ్మెల్యేలు పరిశీలించారు. టోక్యో లో పారాలింపిక్స్ 2025 లో షూటింగ్ లో గోల్ మెడల్ సాధించిన ధనుష్ శ్రీకాంత్ కు స్పోరట్స్ పాలసిలో భాగంగా రూ.కోటి 40 లక్షల నజరానా ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు జిల్లాల్లో స్పోరట్స్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అందులో హకీంపేట, కరీంనగర్, ఆదిలా బాద్ తర్వాత నాలుగో క్రీడా పాఠశాలను హనుమకొండలో ప్రారం భించినట్లు పేర్కొన్నారు. 132 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో శాశ్వ తంగా క్రీడా పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో క్రీడలకు ఇతోధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడల్లో రాణించాలంటే క్రమశిక్షణ అత్యవసరమని, ఎన్నుకున్న క్రీడల మీదే శ్వాస, ధ్యాస ఉండాలని అప్పుడే విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా రాణించ గలుగుతారని అన్నారు. ప్రపంచం మొత్తం ఇటు వైపు చూడాలంటే విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్రీడల పై పూర్తి స్థాయి లో దృష్టి సారించకపోతే క్రీడల్లో రాణించలేరని అన్నారు. విస్తీర్ణం లో తెలంగాణ రాష్ట్రం కంటే చిన్న దేశమైన దక్షిణ కొరియా ఇటీవల జరిగిన ఒలంపిక్స్ లో 36 స్వర్ణ పథకాలు సాధించాయని, మనం ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించలేదని మనం ఎందుకు పతకాలు సాధించలేక పోతున్నామో విద్యార్థులు ఆలోచించా ల్సిన అవసరం ఉందని అన్నారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా కేవలం క్రీడల పైనే ఆసక్తి కనబరచాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచే యోచన చేస్తామని తెలిపారు. క్రీడల్లో పైరవీలకు ఆస్కారం లేదని స్పష్టం చేసిన మంత్రి స్పోరట్స్ అథారిటీ లీగ్ తెలంగాణ 2025-26 విద్యా సంవత్సరం కోసం 80 మంది బాల బాలికలతో హన్మకొండ లో స్పోరట్స్ స్కూల్ ను ప్రారంభొచడానికి అనుమ తులు మంజూరు చేశామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రభుత్వం స్పోరట్స్ పాలసీని తీసుకొచ్చిందని, దీంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. చిన్న వయసు నుంచే ప్రతిభావంతులను గుర్తించి వారికి శిక్షణ, పోషణ, శారీరకంగా దృఢంగా ఉండేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, క్రీడా పాలసీ ద్వారా ప్రతి జిల్లాలో ఆధునిక స్టేడియాలను, శిక్షణా కేంద్రాలు, క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని,అదేవిధంగా క్రీడారంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం స్పోరట్స్ హబ్ ఆఫ్ ఇండియా గా ఎదగడమే స్పోరట్స్ పాలసీ ప్రధాన లక్ష్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోరట్స్ యూనివర్సిటీని స్థాపిస్తుందని ఈ యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోరట్స్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. గురు వందనం కింద తెలంగాణ క్రీడా విభాగం కోచ్ ల కోసం మొదటిసారిగా ప్రత్యేక సంక్షేమ పథకం ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా కోచ్ లకు రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని, ఇందులో ఆసుపత్రి చికిత్స, పరీక్షలు, మందులు,చికిత్స తర్వాత అవసరమైన సేవలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని స్టేడియాల్లో వేసవి శిక్షణ శిబిరాలు, శిక్షణ కార్యక్రమాల కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొదటిసారిగా షేపింగ్ యంగ్ ఇండియా- 2025 పేరుతో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం కోసం సీఎం కప్- 2024 ను నిర్వహించామని, మొదటిసారిగా పారా గేమ్స్ ను కూడా ఈ టోర్నమెంట్లో చేర్చడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం మంత్రి విద్యార్థిని విద్యార్థులకు స్పోరట్స్ డ్రెస్సులు, కిట్ లను పంపిణీ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ క్రీడా పాఠశాలను ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ౽ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల సమష్టి కృషితోనే హనుమకొండలో క్రీడా పాఠశాల ఏర్పాటు సాధ్యమైందన్నారు. క్రీడా పాఠశాలను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్టేడియంలో పలు అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు క్రీడలలో ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. క్రీడా రంగంలో ఎంతో చరిత్ర కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడా పాఠశాల క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేమంతా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరగా క్రీడా పాఠశాల ఏర్పాటుకు అంగీకరించారని పేర్కొన్నారు. అన్ని వసతులతో శాశ్వత స్పోరట్స్ స్కూల్ నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. హనుమకొండ జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసిన క్రీడా పాఠశాలను స్పోరట్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించాలంటే యువతను క్రీడల వైపు మళ్ళించాలని పేర్కొన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక వృత్తంతోపాటు మానసిక వికాసం పెంపొందుతాయన్నారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. క్రీడల్లో రాణించి మంచి పేరును సాధించాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో స్టేడియం మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వైస్ చైర్మెన్ ఎం డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడానికి స్పోరట్స్ పాలసీని తీసుకువచ్చిందని విద్యార్థిని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పతాకాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ క్రీడల పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమలో దాగి ఉన్న కిడా నైపుణ్యాలను సామర్థ్యాలను వెలికితీయాలన్నారు. శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం వల్ల మంత్రి తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేశారని, నేడు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభించుకొని నిర్వహిస్తున్నామని, శాశ్వతంగా క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మామిండ్ల రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డి వై ఎస్ ఓ అశోక్ కుమార్, క్రీడా సంఘాల ప్రతినిధులు అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్

గణపురం రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారి త్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) ఏదులాపురం శ్రీనివాస్ చారి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట లాయర్ రమేష్, జర్నలిస్టులు జాలిగం రాజు, వివేకానంద తదితరులు ఉన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గీసుగొండ నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ విద్యార్థులు స్నేహం విలువ చాటారు.ఇటీవల మొంథా తుపాను కారణంగా వరంగల్ నగరాన్ని ముంచెత్తిన వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందిన స్నేహితుడు,గట్టు కింది పల్లె గ్రామవాసి పులి అనిల్ కుటుంబాన్ని బాల్య స్నేహితులు పరామర్శించారు.అతడి కుటుంబ సభ్యులకు.. మిత్రులందరూ కలిసి రూ.32 వేలు అందజేశారు. పరామర్శించినవారిలో ఆకుల రుద్రప్రసాద్,పేర్ల శ్రావణ్,వీరగోని దేవేందర్, షాపురం గణేష్,కందుకూరి కిరణ్,చిప్ప చిరంజీవి,గుండ పృథ్వీరాజ్, తోట పరశురాములు, కంబాల సాంబరాజు,కుర్మగడ్ల రాజు,మండ నవీన్ ఉన్నారు.



# కాట్రపల్లి శివాలయంలో అయ్యప్ప స్వాముల ప్రత్యేక పూజలు

### శివుడికి అభిషేకాలు చేసిన శివ గీత పీఠాధిపతి శివ శ్రీ స్వామి




రాయపర్తి నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని పురాతన శివాలయంలో ఆదివారం గ్రామస్తులతో కలిసి అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీశైలం శివ గీత రెండవ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ శ్రీ శ్రీనివాస స్వామి ఈ పూజలో పాల్గొని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో స్వామి వారి అభిషేకాలతో భక్తులు పులకించిపోయారు ఈ పూజలకు గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి అభిషేకాలను తిలకించారు ఆలయ భక్త మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలోని అయ్యప్ప స్వాములకు భక్తులకు బిక్ష (అన్న ప్రసాదం) ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శివ శ్రీ శ్రీనివాస స్వామి మాట్లాడుతూ గ్రామాలలో ఆలయాలు ఉండడం వలన గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు నిత్యం దీపారాధన భగవంతుని నామస్మరణ చేయడం వలన మానసిక ప్రశాంతత లభించి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ప్రతి ఒక్కరు భగవంతుని పట్ల భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు తద్వారా వైరాలు తొలగి క్రోధము వీడి ప్రజలంతా కలిసి మెలిసి ఉండి గ్రామాలన్నీ సస్యశ్యామలంగా పాడిపంటలతో పచ్చటి పంట పొలాలతో తులతూగుతాయి అన్నారు ప్రతి గ్రామంలో బడి గుడి ఉండాలన్నారు బడి ఉంటే ప్రతి ఒక్కరికి అక్షరాలను అందించి విద్యను నేర్పి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతుం దన్నారు అలాగే గుడి ఉండడం వలన దైవచింతన పెంపొంది గ్రామాలలో మానసిక ప్రశాంతత తో పాటు ప్రేమ అనురాగాలు ఆప్యాయతలు పెంపొంది వాటి వలన గ్రామాలన్నీ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతాయన్నారు బడులను గుడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆలయ భక్త మండల కమిటీ సభ్యులు అయ్యప్ప స్వాములు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## కాళేశ్వరాలయంలో నేడు నందీశ్వరుడికి అభిషేకం

### భారీగా తరలిరానున్న భక్తులు



కాళేశ్వరం నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం క్షేత్రంలో కార్తీక బహుళ త్రయోదశి సోమవారం తేది 17 సాయంత్రం 6 గం. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రదోష కాలంలో నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించబడును. సమస్త దోష నివారణకు నందీశ్వరుడు అభిషేకం ఎంతో ప్రాముఖ్యత సంతరించు కున్నదని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నందీశ్వరస్వామి అభిషే కం వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఉప ప్రధా నార్చకులు పనకంటి నగేష్ శర్మ పేర్కొన్నారు.నందీశ్వరుడి అభిషేకానికి భక్తులు భారీగా తరలిరానుండడంతో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## తండ్రి జ్ఞాపకార్థం బెంచీలు వితరణ



గీసుగొండ నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): మండలములోని మచ్చాపూర్ గ్రామములో మాజీ వార్డు సభ్యురాలు వేల్పుల మమత సురేష్ దంపతులు రూ.25 వేలు వెచ్చించి గ్రామంలో బెంచిలను ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా దాత సురేష్ మాట్లాడుతూ తన తండ్రి వేల్పుల సాంబయ్య స్మారకార్థం బెంచీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఖాళీ సమయాల్లో వృద్దులు, గ్రామస్థుల కష్ట సుఖాలను పంచుకునే వేదికగా ఈ బెంచీలు ఏర్పాటు తోడ్పడుతుందని ఆకాంక్షిం చారు.ఎస్సి కాలనిలో బెంచీలు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ప్రభుత్వ ఉపాద్యాయులు కర్ణకొటి రాంమూర్తి,గ్రామస్థులు నమిండ్ల పరం జ్యోతి,రవి,చక్రపాణి,సంపత్, నర్సయ్య, క్రిష్ణ,రాజయ్య,సురేందర్,కుమార స్వామి,సురేష్ ,పైడి,కుమార్, అజయ్,సునీల్, బంటి,నరసింహ స్వామి, నరసింగొా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

వర్ధన్నపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వర్ధన్నపేట వివిధ పార్టీల నాయకులు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అక్బర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, బైరి రాజు, చంద్రయ్య, వెంకన్న, కుమార్, రాంచరణ్, లు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై సాయిబాబాని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ చేసి అనంతరం శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుకొండ వేణుగోపాల్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, మాజీ దేవస్థానం చైర్మన్ సిల్వేరు కుమారస్వామి, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, మాజీ సర్పంచులు పెంచాల కుమార స్వామి, కర్ర.వెంకటరెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు తిరుపతి సురేష్, మాజీ ఎంపీటీసీ మార్త సారంగపాణి, మైనారిటీ నాయకులు ఎండి రహీం, మాజీ అధ్యక్షులు యాకర సందీప్ ,నాయకులు పిట్టల రాజు, కౌన్సిలర్ బానోత్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు శ్రవణ్ మొ,,లగు వారు పాల్గొన్నారు.








## పలు శుభకార్యాలయాల్లో పాల్గొన్న బీజేపీ శ్రేణులు



గీసుగొండ నవంబర్16 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో బీజేపీ మండల ఉపాధ్యక్షురాలు కత్తి హేమలత వెంకటేశ్వర్లు దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవి కుమార్ హాజరై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గంగదేవిపల్లి గ్రామానికి చెందిన గొనే బిందు శ్యామ్ దంపతులు నూతనంగా ప్రారంభించిన 'టీ వనం' టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి సల్ల రాజు,కందికొండ ప్రదీప్,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదారి,మండల కార్యదర్శి మర్రి కుమార్,వటుకుల గోపి,కోట అనిల్, చాపర్తి నవీన్, పాకనటి శ్రీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అడువాలా అఖిల్,మడిశెట్టి రాము,సల్ల రమేష్,గడ్డమీడి బాలరాజు,గొనే ఐలయ్య, సింగిరెడ్డి అనిల్, పెండ్లి శశాంక్, సల్ల సంబరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెళ్లి అనేది ఒక పవిత్ర బంధం

**వధూవరులను ఆశీర్వదించిన, ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డి**



తొర్రూరు నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): పెళ్లి అనేది ఓ పవిత్ర బంధం అని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రురు పట్టణంలోని అమ్మాపురం రోడ్డులోని బిఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన పాలకుర్తి నియోజకవర్గ యువజన అధ్యక్షులు దారవత్ రాజేష్ నాయక్ వివాహ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ,రాయపర్తి, కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్,రవీందర్ రెడ్డి, తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, వెంగల్ రావు, బిక్షం గౌడ్,ప్రవీణ్ గౌడ్,వెలుగు మహేశ్వరి, శోభ,వెంకట్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి,మోకాటి వెంకన్న,గోపి నాయక్, యూత్ నాయకులు అయ్యావుల ప్రవీణ్ యాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, నడిగడ్డ మధు, జాటోత్ నరేష్, భరత్ కుంభం మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు




నల్ల బెల్లి నవంబర్ 16 మేజర్ ను సూర్య: అమ్మాయిలను ఒలంపిక్స్ వైపు మళ్లించాలని ఉద్దేశంతో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన 'కేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్' టాలెంట్ జిల్లాస్థాయి పోటీలలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శంకరయ్య గారి నేతృత్వంలో త్రయత్లాన్ గరల్స్ అండర్ 14 విభాగంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న హారిక (బంగారు పతకం) మహాలక్ష్మి (వెండి పతకం) అక్షిత (కాంస్య పతకం) వరుసగా ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలను కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత ఉపాధ్యాయులు గిన్నారపు బుచ్చన్న అభినందించారు.

# విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

**రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

హనుమకొండ, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థ్యంతో డెయిరీ నడుస్తుందని తెలిపారు. డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థ్యంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక



సమర్పించాలని కలెక్టర్ కు సూచించారు. అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### విజయ డెయిరీ ఔట్ లెట్ ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విజయ డెయిరీ ఔట్ లెట్ ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విజయ్ డైరీ ఉత్పత్తుల పరిశీలించి, ఉత్పత్తులను మంత్రి కొనుగోలు చేశారు.





# గత 15 రోజుల నుండి ఏకలవ్య పాఠశాలలో ఉప్పు కారంతో కూడిన భోజనం పెడుతున్న సిబ్బంది

కొత్తగూడ నవంబర్ 16 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలం లోనిపోగుళ్ల పల్లి లో గల ఏకలవ్య పాఠశాలకు కూరగాయల పంపిణీ టెండర్ అయిపోయి 15 రోజులు గడిచిన అప్పటినుండి నేటి వరకు కూరగాయలు తెప్పించకుండా అందుబాటులో ఉన్న కారం తో భోజనం పెట్టి చేతులు దులుపుకుంటున్నారు..ఈ పాఠశాల అడవి ప్రాంతంలో ఉండటంవల్ల పిల్లలు బయటకు రాలేక ఎవరికి చెప్పుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ..నిన్న జరిగిన పేరెంట్స్ సమావేశంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీసినప్పటికీ పాఠశాల యాజమాన్యం మౌనంతో ఉండడం చర్చనీయాంశంగా మారింది. చివరికి ఆది వారం పేరెంట్స్ కమిటీ సభ్యులు వస్తున్నారని గుడ్డుతో కూడిన భోజనం పెట్టడంతో ఆ భోజనంలోనే పురుగులు రావడంతో పేరెంట్స్ వాళ్లు కూడా అట్టి భోజనాన్ని బయటపడేసి ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు... ఇది ఇలా ఉండగా ఏకలవ్య స్కూలు సెంట్రల్ సిలబస్ ఇంగ్లీష్ మీడియం అయినప్పటికీ ఉత్తర భారతదేశం నుండి వచ్చిన ఉపాధ్యాయులు పూర్తిగా హిందీలోనే బోధిస్తున్నారని, ఈ ప్రాంత





విద్యార్థులకు హిందీ భాష లో బోధించడం అర్థం కాకపోవడం తో విద్యార్థులు చదువుల లో వెనుకబడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఉదయం 8 గంటలకు వచ్చిన ఉపాధ్యాయులు మధ్యాహ్నా ఒంటిగంట వరకే ఉండి.... ప్రభుత్వం వాళ్లకు కల్పించిన క్వార్టర్స్ లోకి వెళ్లిపోయి మళ్లీ పిల్లల ముఖం చూసిన సందర్భాలు లేవు.. మరుసటి రోజు 8 గంటలకు మాత్రమే ఉపాధ్యాయులు ప్రత్యక్షమవుతున్నారని అసలు పాఠశాలలో విద్యార్థులు ఏం చేస్తున్నారని కూడా పట్టించుకోవడంలేదని పేరెంట్స్ కమిటీసభ్యులుఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఏకలవ్య స్కూలుకు చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# మత్స్య కారుల సంక్షేమం, ఆభివృద్దే ప్రభుత్వ ధ్యేయం



రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి,
క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

చేపల ఉత్పత్తి లో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చర్యలు.

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో చేప పిల్లలు,
రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తాం

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ రిజర్వాయర్ లో ఉచిత చేప పిల్లలను వదిలిన మంత్రి వాకిటి శ్రీహరి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తదితరులు





హనుమకొండ సూర్యప్రతినిధి, నవంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: మత్స్యకారుల సంక్షేమం, ఆభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాష్ట్ర తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్, తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, లతో కలసి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. మత్స్య కారుల సంక్షేమమే ధ్యేయంగా ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లులు, 10 కోట్ల రొయ్య పిల్లలు వదలేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.123 కోట్లు కేటాయించారని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో చేప పిల్లలు, రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్య పరిశ్రమపై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ధర్మసాగర్ చెరువు రిజర్వాయర్ లా కాకుండా పర్యాటక కేంద్రంగా చేపల రకాలను బట్టి ఏ చేపలను ఏ నిష్పత్తిలో విడుదల చేయాలో అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రొయ్య పిల్లల పెంపకానికి కృషి చేస్తామని, మత్స్యకారులు జీవితాలు బాగుపడేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మత్స్యకారులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, పిల్లలలకు మంచి విద్యా బుద్ధులు చెప్పించాలని సూచించారు. విద్యతోనే మంచి స్థాయికి చేరుకుంటామని అన్నారు. చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా జరిగేలా చూడాలని, ఏ చేప దాని సైజ్ అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మత్స్య సంపదపై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు చెప్పారు. చేపల ఉత్పత్తి కేంద్రాలు గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మత్స్య కారులకు కోటి 40 లక్షలతో బీమా ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. మత్స్య కార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ౼ ధర్మసాగర్ రిజర్వాయర్లో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సాగునీటి పారుదల శాఖ అధికారులు తూముల ద్వారా నీళ్లు వదిలిపెట్టినప్పుడు చిన్న చిన్న చేప పిల్లలు అన్ని కూడా కొట్టుకపోతున్నాయి. తద్వారా వారికి రావాల్సిన దిగుబడి రావడం లేదన్నారు. కాబట్టి సాగు నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ఐరన్ తో చేసిన గ్రిల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్య సహకార సంఘంలో 560 మంది వరకు సభ్యులు ఉన్నారని, ఇంకా 160 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సంఘంలో సభ్యత్వ అర్హతల ప్రకారం ఒక చెరువు విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని ఇవ్వాలన్నారు. మత్స్యకారులు ప్రమాదవశాత్తు చనిపోతే ఎవరికైతే సభ్యత్వం ఉన్నదో వాళ్లకు ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. చేపల ఉత్పత్తి లో దేవాదుల ఎత్తిపోతల పథకం కింద 7 రిజర్వాయర్లు ఉన్నాయని, దాదాపు 7 రిజర్వాయర్ లో కూడా 365 రోజులు నీళ్లుంటాయని చేపల పెంపకానికి ఇవన్నీ చాలా అనువైన రిజర్వాయర్లు అని అన్నారు. ఒక్కొక్క రిజర్వాయర్లో 12 లక్షలు పెంచే అవకాశం ఉందన్నారు. రెండు రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపక కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ౼ మత్స్యకార కుటుంబాలకు, ముదిరాజ్ కుటుంబాలకు, గంగపుత్ర కుటుంబాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో రూ. 123 కోట్ల రూపాయలను కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఒక అద్భుతమైనటువంటి స్వర్ణ యుగాన్ని ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు నిఖిల మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 122 కోట్లతో 26వేలకు పైగా చేప పిల్లల్ని వదులు తున్నామని దీని ద్వారా నాలుగు నుండి ఐదు లక్షల మంది కుటుంబాలకు ఆదాయం చేగురుతుందన్నారు. చేపల పిల్లలను చెరువులో అధికారులు వదిలే సమయంలో సొసైటీ సభ్యులు చేపల సైజు, సంఖ్యను పరిశీలించాలన్నారు. దానికి సుమారుగా రూ.25 లక్షలు వరకు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. ఇదే ధర్మసాగర్ చెరువులో గతేడాది 6 లక్షల చేప పిల్లలను వదలాగా 250 టన్నుల వరకు దిగుబడి వచ్చిందని, దాని ద్వారా రూ. 25-30 లక్షల వరకు మత్స్యకారులు ఆదాయం పొందారని తెలిపారు. మత్స్యకారులు, ఇరిగేషన్ అధికారులు చెరువులో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నప్పుడు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, డీడి హనుమంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, చీఫ్ ప్రోమోటర్ మల్లేశం, సోమయ్య,తహశీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ మత్స్య సహకార సంఘాల సభ్యులు, ,తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు

## మూడో రోజుకు చేరిన రిలే దీక్షలు

తొర్రూరు నవంబర్ 16. మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర మూడవరోజు రిలే దీక్షలను బందు సాయిలు పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన రిలే దీక్షలను ఉద్దేశించి సాయిలు మాట్లాడుతూ, గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా పేదలు ఓట్లు వేసి గెలిపించారని, పేదలు ఓట్లేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఈసందర్భంగా గుర్తుకు చేశారు. అధికారం వచ్చిన తర్వాత ఓట్లేసినటువంటి పేదలను మర్చిపోవడం చాలా దుర్మార్గమని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పేదలు ఎర్రజెండా పార్టీలు మద్దతు తెలియజేస్తూనే గెలిచారని వీరందరి మద్దతు లేకుండా గెలవలేదని వారు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని జోష్యం చెప్పారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేసే వరకు పేదల ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందని వారి సందర్భంగా గుర్తుకు చేశారు. తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇండ్లు పంచి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి పేదల ఆదరాభిమానాలు పొందాలని వారు కోరారు . ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని





డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంపిణీ చేయకపోతే పేదలు తిరగబడే రోజులు వస్తాయని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కమిటీ సభ్యులు డోనక దర్గయ్య, శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆమీర్, పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ, వరలక్ష్మి, శ్రీలత, అమీనా, షమీనా, రాధా, వసంత, రేణుక, గద్దల మంజుల, లక్ష్మి, భాగ్య,, గౌసియా, కవిత, మంజుల, సౌజన్య, సంపూర్ణ ధర్మయ్య, కృష్ణ, నరేష్, రేవూరి శ్రీను, గడ్డల సాయిలు, మల్లయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**

**పెండింగ్ ధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి**

**సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి**



జఫర్ గడ్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: సీసీఐ నిబంధనలు సడలించి వెంటనే పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం చిర్ర కుమారస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం పండించిన వరి పంటకు , పూర్తిస్థాయిలో బోనస్ ఇవ్వలేదు, గత సంవత్సరం ఇవ్వవలసిన బోనస్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటకు సమగ్ర మద్దతు ధర లేకపోవడంతో ప్రతి సంవత్సరం రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడని వాపోయాడు. 11వ సుంఖాన్ని ఎత్తివేయకుండా, ఆంక్షలు విధించకుండా పత్తిని కనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు శాపంగా మారిన కపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, టౌన్ కార్యదర్శి సాకి నరసింగం , వెంకటేష్, అప్సర్, కుమారస్వామి, ఖాదర్, సుధాకర్, భాష బోయిన అనిల్, నల్ల తీగల శీను, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఇంచార్జీలు మారుతారేమో.. కార్యకర్తలు మారరు.!

**నికారాసైన కార్యకర్తలు ఎవరో ప్రణవ్ బాబు గుర్తించాలి**

**చెవులు కొరికే వారిని పక్కన చేర్చుకున్నారు**

**ప్రణవ్ బాబు వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది**

**కొండ తిరుపతి గౌడ్**



కమలాపూర్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : గత పది సంవత్సరాలు పరిపాటి రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వకుళాభరణం కృష్ణమోహన్, పాడి కౌశిక్ రెడ్డి లాంటి ఎంతో మంది నాయకులు పార్టీకి ఇంచార్జీ లుగా పని అధికార దాహం తో పార్టీలు మారారు కానీ నికారాసైన కార్యకర్తలు గా మేము పార్టీ జెండా పట్టి నిల్చున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ తిరుపతి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కమలాపూర్ మార్కెట్ యార్డ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ప్రణవ్ బాబు ను విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ వాళ్ళు చిన్న పిల్లలు అంటూ మాట్లాడిన దానికి కొండ తిరుపతి గౌడ్ కౌంటర్ ఇచ్చారు. కష్ట కాలంలో బిఆర్ఎస్ పార్టీ అణిచివేతకు తట్టుకుని పార్టీ కోసం పని చేశామని అన్నారు. ప్రణవ్ బాబు 2023 శాసన సభ ఎన్నికల ముందు వరకు ఏ పార్టీలో ఉన్నారో గుర్తుచేసుకోవాలన్నారు. పార్టీ ఇంచార్జీ గా అందరినీ సమన్వయం చేయాల్సిన వ్యక్తి చెవులు కొరికే వారికి పక్కన కుర్చీ వేసి కూర్చోబెట్టుకుని పార్టీకి తీవ్ర నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. లాభాల కోసం పార్టీలోకి వచ్చిన నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీకి నష్టం చేస్తున్న ప్రణవ్ బాబు పై అధిష్టానానికి త్వరలోనే పిర్యాదు చేస్తామన్నారు. ప్రణవ్ బాబు చేసిన ఆ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భక్తుల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా

# అభివృద్ధి కార్యక్రమాలు



మొదటి పేజీ తరువాయి..

తినకుండా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని పునరుద్ధరిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మ తల్లుల ను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బంధువుగా బాధ్యుడిగా వ్యవహరిస్తూ అమ్మవార్ల జాతరను విజయవంతం చేయడానికి చొరవ చూపుతున్నారని, అమ్మవార్ల కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడమే కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని వివరించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారంలో పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేస్తున్నామని, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అనుకు న్న సమయానికి పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రానున్న మేడారం జాతర సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం నుండి తాడ్వాయి మండల కేంద్రం వరకు పలు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతోపాటు వారికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భక్తి, శ్రద్ధ, బాధ్యతతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నామని ఎన్ని కోట్ల మంది భక్తులు వచ్చిన ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని సీతక్క తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు,ఈ ఓ వీరస్వామి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, ట్రస్టు బోర్డు చైర్మన్ లచ్చు పటేల్, గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి పీర్ల వెంకన్న,మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర, గ్రామకమిటీ అధ్యక్షుడు రానా రమేష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హడుపుస్సా జిల్లా స్థాయి పోటీల్లో విద్యాధరి స్కూల్ విద్యార్థుల సత్తా

**పోటీల్లో పాల్గొన్న ఐదుగురు విద్యార్థుల్లో ముగ్గురు విజేతలు**

**అభినందనలు తెలిపిన పాఠశాల యజమాన్యం**

హనుమకొండ , నవంబర్ 16, మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస, పోటీల్లో విద్యాధరి స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం భారతీ విద్యా భవన్ స్కూల్లో నిర్వహించిన హనుమకొండ జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలను హడుపా ఆధ్వర్యంలో నిర్వహించగా 21 పాఠశాలల నుండి 105 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొ



న్నారు. వారిలో విద్యాధరి స్కూలుకు చెందిన ఐదుగురు విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా అందులో ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి ముగ్గురు విజేతలుగా నిలిచారు. వారిలో తెలుగు వ్యాసరచన పోటీల్లో పదవ తరగతికి చెందిన పులికంటి ఆశ్రీక ప్రథమ స్థానం, ఇంగ్లీష్ స్పీచ్ లో ఆద్వితేయ ప్రథమ స్థానం, తెలుగు స్పీచ్ లో నైన్త్ క్లాస్ స్టూడెంట్ నిత్య ద్వితీయ స్థానంలో బహుమతి గెలుచుకున్నారు. వీరందరికీ హడుపుస్సా జిల్లా అధ్యక్షులు తక్కలపల్లి బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, న్యాయ నిర్ణేతలు లింగారావు, తెలుగు భాష ఉపాధ్యాయులు రవికుమార్, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ మాణిక్య రావు చేతుల మీదుగా బహుమతులు, మేమంటో లు ప్రధానం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ




ప్రతిభ చాటారని, భవిష్యత్తులో మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని,ఈ పోటీలు భవిష్యత్తులో ఎంతగానో దోహదపడతాయని, ఉన్నత లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని చదువులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, జనార్ధన్, రామారావు, వెంకటరమణ, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సతీష్, నితిన్ పాల్గొన్నారు.



# వెంకటాపురంలో జోరుగా వడ్డీ వ్యాపారం



వెంకటాపురం నూగూరు నవంబర్ 16 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురంమండలంలో చాలా కాలంగా అధిక వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్కు చెందిన కొంతమంది వడ్డీ వ్యాపారులు స్థానికంగా ఉన్న వారితో కలిసి ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, చిరు వ్యాపారులు, చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, రోజు కూలీ చేసుకునేవారే ఈ వడ్డీ వ్యాపారుల టార్గెట్. సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతూ అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఎక్కువగా వీరు రాజమండ్రి ప్రాంతానికి చెందినవారుగా సమాచారం. అత్యవసరంగా ఎవరికైనా డబ్బులు అవసరం వస్తే ఇంతకు ముందు తమ వద్ద తీసుకున్న వ్యాపారుల నుంచి రికమండ్ చేయించుకోవడంతోపాటు ఖాళీ ప్రాంసరీ నోటు పైన సంతకాలు చేసి ఇవ్వాలి. ముందుగా వీరు చెప్పే మాటలకు, వడ్డీ కట్టే విధానానికి పొంతన ఏ మాత్రం ఉండదు. ముందు నూటికి రెండు రూపాయల వడ్డీ. వారానికి కొంత చెల్లిస్తే సరిపోతుంది అంటూ మూడు నెలల కాలపరిమితిని విధిస్తారు. కానీ, చివరికి మొత్తం చెల్లించేటప్పటికి రూ.6 పైగానే వరకు చెల్లించవలసిన పరిస్థితి ఎదురవుతుంది. ఎందుకు ఇంత వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే ఇది వడ్డీ వ్యాపారం ఇలానే ఉంటుంది.. మీరు ఒకవేళ చెల్లించలేకపోతే మీరు ఇచ్చిన ప్రాంసరీ నోట్టు మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. చాలామంది పనులు లేక తీసుకున్న అప్పుకు వడ్డీ కట్టలేకపోతున్నారు. దీంతో ఈ వడ్డీ వ్యాపారులు కూలీలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్పుకుంటే తమ పరువు పోతుందన్న ఉద్దేశంతో ఎంత వడ్డీ అయినా చెల్లించక తప్పడంలేదంటూ వారు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రంలో రోజుకో ఊరు చొప్పున వారానికి ఏడు రోజులు వీరి వ్యాపారం 3 పువ్వులు 6 కాయలుగా కొనసాగుతోంది. మండల కేంద్రంలో జరుగుతున్న ఈ దందా గురించి అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారుల నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తపాల ఉద్యోగుల సంఘం తెలంగాణ సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కుడుదుల కిష్టయ్య



కాటారం, నవంబర్ 16, మేజర్ సూర్య న్యూస్:తెలంగాణ సర్కిల్ తపాల ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం పోస్టుమాస్టర్ కుడుదుల కిష్టయ్య ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఏఐ జీడిఎస్యు రాష్ట్ర మహాసభల ఐదవ వార్షిక సమావేశాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించగా ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ సేవక్ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో కిష్టయ్యను తెలంగాణ సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమన్యాయం జరగలేదని , కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో తపాలా కార్యాలయం ఏర్పాటు చేస్తూ బి పి ఎం నియమించినట్లు తెలిపారు. తపాల శాఖలో బ్రిటీష్ గవర్నమెంట్ చట్టాలు అమలులో ఉన్నాయని ఉద్యోగులకు సమన్యాయం జరగాలంటే బ్రిటిష్ చట్టాలను తొలగించాలని , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరి గాన్ పే స్కేల్ అమలు జరగాలని పేర్కొన్నారు. తెలంగాణ సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు కిష్టయ్య అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు

రాయపర్తి నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన మంద వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు ఆదివారం వెంకన్న ఇంటికి వెళ్లి అతని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అతని కుటుంబానికి 13 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మంద యాకుబ్ రెడ్డి కాయిత వెంకన్న కొనుకటి నర్సిరెడ్డి ఏసి రెడ్డి మోహన్ రెడ్డి మహేందర్ గొట్టం రాజు ఆరెల్లి ఉప్పలయ్య ఆబోతు చేరాలు మడి పెద్ది వెంకన్న ఏసిరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సిరికొండ



గణపురం రూరల్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: సీనియర్ జర్నలిస్టు కవి రచయిత దివంగత ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మోరంచపల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా ఆదివారం సాయంత్రం మండలి విపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రాఘవులు తో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

# సీనియర్ జర్నలిస్టు రాఘవులు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

గణపురం రూరల్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: సీనియర్ జర్నలిస్టు కవి రచయిత, దివంగత సీనియర్ జర్నలిస్టు ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మొరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రితోపాటు ప్రముఖులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,



భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.





# ఫుట్ ఓవర్ బ్రిడ్జితో ఘట్టమ్మ తల్లి భక్తులకు ఊరట



## 45 లక్షల నిధులతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 16 (మేజర్ న్యూస్): జిల్లా సమీపం లోని గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేదతీరే అవకాశం ఉందని, తల్లికి తలవం చందే భక్తులు ముందు కదలరని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద 45 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందు సాగుతారని, జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం భక్తులు సేద తీర్చడానికి అనేక



స్థలాలు ఉన్నాయని, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికి నిధులు సరిపోని పక్షంలో అదనపు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం

మొదటి పేజీ తరువాయి..

వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖను నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునే వారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపుకునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతామని, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని మంత్రి సురేఖ స్పష్టం



చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి అన్నారు. వన భోజనాల తర్వాత కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తనను కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.









# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే మురళి నాయక్
- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కేసముద్రం,నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడుతుం దని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండలం,తాళ్ల పూసపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాలకు ఆదివారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు పథకాన్ని విస్తరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ జడ్పీటీసీలు కదిర సురేందర్,బండారి వెంకన్న,జిల్లా నాయకులు బండారి దయాకర్, ముదిగిరి సాంబయ్య, మండల తహసీల్దార్ జి. వివేక్, ఎంపీడీవో క్రాంతి, గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు



నర్సంపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోశాల మమత-రవి దంపతుల కుమారుడు సాయి గణేష్-రమ్య దంపతుల వివాహ మహోత్సవం నెక్కొండ రోడ్డులోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా వివాహ మహోత్సవంకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- నలుగురు మహిళలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మహబూబాబాద్ నవంబర్16మేజర్ న్యూస్(సూర్య) వ్యభిచార స్థావరపై పోలీసులు శనివారం రాత్రి మెరుపు దాడి చేశారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర బజార్ లో అత్యంత రహస్యంగా హైటెక్ వ్యభిచారం నడుపుతున్నారని పక్క సమాచారంతో సోదాలు నిర్వహించడం జరిగిందని,వ్యభిచారం చేస్తున్న నలుగురు మహిళలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.దాడులలో ఎస్ఐ సూరయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

- ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు
- కరపత్రాల ఆవిష్కరణ

కేసముద్రం,నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19వ తేదీన హైదరాబాదు లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఎంసీపీఐ యు పార్టీ, ఏఐసీటీయు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం మండలం,ఉప్పరపల్లి గ్రామంలోని రాములోరి గుడి వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ,అమరజీవి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండో దశ కాల్వకు నామకరణం చేయాలని,అదేవిధంగా సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ మీద ఆయన కాంస్య విగ్రహం పెట్టాలని అన్నారు.అయితే ఇటీవల సూర్యాపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువకు నామకరణం చేస్తానని ఆయన సంతాప సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పునః పరిశీలించాలని కోరుతూ ఈనెల 19వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కంచ వెంకన్న కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పలుస సంపత్, కంకల శ్రీనివాస్,నూకల లింగస్వామి,సకినాల నరేష్,బట్టు మురళి,కంచ కుమారస్వామి, అంకిరెడ్డి రాంబాబు,ఎండి పాషా, మరుపాల కుమార్, కంచ రాజు పాల్గొన్నారు.




# తాళ్లపూసపల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకు సీపీఎం వినతి



కేసముద్రం,నవంబర్ 16: మేజర్ న్యూస్ (సూర్య) : కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి గ్రామంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం కేసముద్రం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి మాద శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కు వినతిపత్రం అందజేశారు. తాళ్లపూస పల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. 2023లో పూసపెల్లి ఎస్టి బజార్ నుండి రాజ్య తండా వరకు బీటీ రోడ్డుకు రెండు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, శిలాఫలకం వేసి నేటికీ పనులు పూర్తి చేయలేదని, గ్రామపంచాయతీ నుండి చెరువు కట్ట మీదుగా మోరి తండా రోడ్డు నిర్మాణం మూడు కోట్లు మంజూరు కాగా నిర్మాణం పూర్తికాలేదని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరి గోడ లేక పరిశుభ్రత లోపించి ప్రజలు ఇబ్బందు లు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్థానిక సమస్యలు పరిష్కరించి ప్రజల్ని ఆదుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం స్థానిక నాయకులు శాఖ కార్యదర్శి మాద శ్రీనివాస్, శేఖర్ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.సి.ఆర్.బిలో అఖిల భారత సహకార వారోత్సవాలు



భీమదేవరపల్లి, నవంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య): అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆదివారం భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, సహకార రంగ ప్రాధాన్యం, ఆవిష్కరణల పై రైతులకు అవగాహన కల్పించారు. సహకార రంగం ద్వారా గ్రామీణాభి. వృద్ధిని బలోపేతం చేయడం, ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాల్లో ఆవిష్కరణల ప్రాముఖ్యత అంశాలపై వివిధ వక్తలు ప్రసంగించారు. సంఘ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార వ్యవస్థ వెన్నెముకలా నిలుస్తోందని, ఈ సంస్థలు ప్రజల ఆర్థిక, సామూ హిక అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని తెలి పారు. సహకార శిక్షణ కేంద్రం వరంగల్ ప్రిన్సిపాల్ ఎల్.యాకుబ్, అసిస్టెంట్ రిజిస్ట్రర్, లెక్చరర్ నాగనారాయణ, హనుమకొండ డి సి ఓ సీనియర్ ఇన్స్పెక్టర్ అఫ్జల్ తదితరులు సహకార రంగ అభి వృద్ధి, ఆవిష్కరణల అవసరాన్ని వివరిం చారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ రా రెడ్డి, కార్యవర్గ సభ్యులు, అడహాక్ కమిటీ సభ్యులు, సంఘ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పాలకుర్తి నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో భూపాల పల్లీలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీలలో పాలకుర్తి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన పూజారి శ్రీహరిషిని హనుమకొండలో శ్రీ చైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతూ అండర్ 14 ఇయర్స్ క్యాటగిరి లో స్విమ్మింగ్ లో(బ్రెస్ట్ స్ట్రోక్)ఉత్తమ ప్రదర్శన కనపరిచి ఈనెల 17 నుంచి 19 వరకు పెద్దపల్లిలో జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఉమ్మడి జిల్లా స్విమ్మింగ్ సెక్రెటరీ తెలియజేశారు. విద్యార్థి రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందించారు.

## మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





నర్సంపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమరయ్య అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నర్సంపేట గౌరవ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జల్లి గ్రామానికి చేరుకొని జక్క కొమురయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.కొమురయ్య భౌతికాయాన్ని సందర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షుడు. క్లస్టర్ బాధ్యులు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ,ఖానాపురం మాజీ ఎంపీపీ,మాజీ మార్కెట్ చైర్మన్,చెన్నారావుపేట మాజీ జెడ్పిటిసి,సొసైటీ చైర్మన్లు,నియోజవర్గ నాయకులు, డైరెక్టర్లు. మాజీ సర్పంచ్లు .మాజీ ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం

**- నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**





పాలకుర్తి నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రాంతం మొత్తం పండగ వేళలా మారిపోయింది.కార్యాలయం ప్రారంభించిన తరువాత ఇద్దరు నేతలు పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహిళా కాంగ్రెస్, యువజన విభాగం, గ్రామాల నుంచి వచ్చిన మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, భారీగా తరలివచ్చి వేడుకకు విశేషంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ పాలకుర్తి లో కాంగ్రెస్ కుటుంబానికి ఈ రోజు కొత్త కార్యాలయం పార్టీ బలాన్ని మరింత పెంచుతుంది. ఈ భవనం కేవలం ఇటుకల సముదాయం కాదుఇది మన సేవా సిద్ధాంతానికి, ప్రజా ఉద్యమాలకు, మీ నిబద్ధతకు ప్రతీక. ప్రతి కార్యకర్త ఈ కార్యాలయాన్ని ప్రజల సమస్యలు పరిష్కరించే కేంద్రంగా ఉపయోగించాలి. ఈ ద్వారం ఎప్పుడూ ప్రజల కోసం తెరిచే ఉంటుంది. మీ అంకితభావం వల్లే పాలకుర్తిలో కాంగ్రెస్ బలంగా నిలుస్తోంది.రాబోయే రోజుల్లో మనం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ఈ కార్యాలయం నుంచే రూపుదిద్దుకుంటాయి. ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురాలి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి మీ అందరూ ఇంతకంటే ఎక్కువ శ్రమించాలి. పాలకుర్తి అభివృద్ధి కోసం నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.అనంతరం ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఈ స్థాయి ప్రజాభిమానాన్ని సంపాదించడం మీ అందరి కష్టానికి ఫలితం. ఈ కొత్త కార్యాలయం పార్టీ బలోపేతానికి కేంద్రంగా పని చేయాలి. ప్రతి రోజు కార్యకర్తలు ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు రికార్డు చేయాలి, గ్రామ గ్రామానికి సమాచారం పంచాలి. మీ అందరిలో ఉన్న జోష్, త్యాగం, నిబద్ధతే కాంగ్రెస్ పార్టీకి శక్తి. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నుంచి కాంగ్రెస్ విజయం ఘనంగా రావాల్సిన బాధ్యత మీ భుజాలపై ఉంది. మీతో కలిసి యశస్విని రెడ్డి గారి నాయకత్వంలో పాలకుర్తి లో అభివృద్ధిని కొత్త స్థాయికి తీసుకెళ్తాం.ప్రజలకు అండగా నిలబడే ప్రతి అడుగు ఈ కార్యాలయం నుంచే ప్రారంభం అవుతుంది. మీలో ఒక్కొక్కరు పార్టీ సైనికులే. మనం కలసి పనిచేస్తే పాలకుర్తి కాంగ్రెస్‌ను కొత్త ఎత్తులకు తీసుకెళ్లగలుగుతాము అని ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు కార్యకర్తలను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాఘవరావు,మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండీ మదర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, బైరు భార్గవ్,మాదాసు హరీష్, బండిపల్లి మణెమ్మ, భాస్కర్, ఎండీ సలీం, భాస్కర్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్



చెన్నారావుపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : ఆదివారం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సోదరుడు దొంతి నళిని రెడ్డి-రాంరెడ్డి ల పుత్రిక సాహితీ రెడ్డి-అనిరుద్ రెడ్డి వివాహ వేడుక హన్మకొండ లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు హజరైన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన రమేష్. కాంగ్రెస్ శ్రేణులు పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ మండల కార్యదర్శి మోహన్ నాయక్,మాజీ ఎంపిటిసి రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్, నాయకులు రములు నాయక్ బొంత శ్రీను మాజీ సర్పంచ్ లు స్వామి నాయక్ గణేశ్ చెన్నారావుపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్,ఆయా గ్రామాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంద సోములు, కంది నారాయణ రెడ్డి,ఏటుకూరి జెయరాజ్, రవి నాయక్, నాయకులు రమేష్, జోరు వీరయ్య నాని, చీకటి చిన్న రాజు, పాల్గొన్నారు..

సూర్య
సోమవారం 17 నవంబర్ 2025

# సూర్యాపేట లో జరిగే రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయండి

- ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
- కే.జీ.కే.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య



పాలకుర్తి నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) నవంబర్ 28,29, 30, తేదీల్లో4 వ మహాసభ సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలనీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ,జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య లు అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో సంఘం కమిటీ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం మండల రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాన్ని నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని . ప్రమాదానికి గురైన గీత కార్మికులకు రాష్ట్రంలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి.కాటమయ్య సేఫ్టి మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి.మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. గీత కార్మికులకు తాడి చెట్టు పడిన ప్రమాదానికి గురై మరణించిన వారి భార్యలకు పించిని ఇవ్వాలని. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి.రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు వారి సంక్షేమానికి బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలి. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి.తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య మాట్లాడుతూ అలాగే కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి. గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీ 18 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు బండి కొండయ్య,మండల కేజీ కె ఎస్ నాయకులు కమ్మ గాని పరుశురాములు, గూడ రవీందర్ గిరగాని కమ్మగాని శ్రీకాంత్ తాళ్లపల్లి మదర్,కమ్మగాని శ్రీకాంత్, కమ్మగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం నిర్మాణం అడ్డుకుంటాం



చెన్నారావుపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం కోసం భవన నిర్మాణం చేస్తే అడ్డుకొని తీరుతామని. బీఆర్ఎస్ మండల నాయకులు ,మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు అన్నారు . ఆలయ నిర్మాణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు. ప్రభుత్వ భూమి లో ప్రజల అనుమతి లేకుండా సంక్షేమ సంఘం ను ఎలా నిర్మిస్తారని అన్నారు. వృద్ధుల సంక్షేమ సంఘం కాకుండా సిద్ధేశ్వర ఆలయంలో కల్యాణ మండపాన్ని నిర్మిస్తే బాగుంటుందన్నారు. వేరే ఇతర భవనాల నిర్మాణం చేపడితే కచ్చితంగా అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు.

## దొంతి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి



నల్లబెల్లి నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సోదరుడు దొంతి రాంరెడ్డి-నళినీ రెడ్డి గార్ల కూతురు సుస్మితా రెడ్డి-అనిరుద్ రెడ్డి గార్ల వివాహ మహోత్సవం నేడు హన్మకొండ, వడేపల్లిలోని ఎస్వి కన్వెన్షన్ హాల్ జరగగా వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి. కార్యక్రమంలో రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్ రంగాపురం గ్రామం వర్కింగ్ ప్రెసిడెంట్ దూలపల్లి రవి గ్రామ సీనియర్ నాయకులు మార్తా రమేష్ పాల్గొన్నారు

## నూతన దంపతులకు ఆశీర్వాదము శుభాకాంక్షలు





దేవరుప్పుల నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ - స్వప్న రాథోడ్ వివాహ వేడుక ఆదివారం అన్నారం రోడ్ తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బీఆర్ కన్వెన్షన్ లో నిర్వహించగా వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్ సీనియర్ నాయకులు రామచంద్రు నాయక్ నాయకులు దౌపాటి నరసయ్య భూక్యాద ధారావత్ రవీందర్ చింత నిఖిల్ బానోతు శ్రీను బానోతు భాస్కర్ బోడ యాకన్న నువ్వు నావత్ నరసింహ వెంకన్న యాకన్న హరీష్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు జోన్ కబడ్డీ ఎంపికలు విజయవంతం

- 140 మంది బాల-బాలికలు పాల్గొన్నారు
- 20 మంది బాలికలు జిల్లా స్థాయికి ఎంపిక
- ఆత్మకూరు మండల కబడ్డీ క్రీడా అధ్యక్షులు బరుపట్ల కిరీటి



ఆత్మకూరు నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జోన్ కబడ్డీ ఎంపికలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. మొత్తం 140 మంది బాల-బాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో ప్రతిభ చూపిన 20 మంది బాలికలు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికిహాజరైన ముఖ్య అతిథులు: గడ్డం రమేష్ గౌడ్, హసన్పర్తి జోన్ అధ్యక్షులు జోన్ కార్యదర్శి శ్రీనివాస్, ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూరు మాజీ సహకార వ్యవసాయ సంఘం అధ్యక్షులు,వాగ్దేవి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కిషన్, మండల ఉపాధ్యక్షుడు సంగలా రాజు, సెయింట్ థెరీసా పాఠశాల పి ఈ టి శ్రీకాంత్, మండల నాయకుడు సంగే మహేందర్, మండల యూత్ కార్యదర్శి కరీం,బయ్యా రవికుమార్, దుర్గ ప్రసాద్తదితరులు కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మండల బిజెపినాయకులు



నెల్లికుదురు 16 నవంబర్ మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ కార్యకర్తలనుకుటుంబ సభ్యులుగాభావించేగొప్పవ్యక్తిత్వంఉన్నవ్యక్తిఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అనిబిజెపి మండల నాయకులు అన్నారు.ఆదివారం హైదరాబాద్ లో జాటోత్ హుస్సేన్ నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికిమండలనాయకులువెళ్లి వారికుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశానికి వెళ్లిన వారిలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోత్ మదన్ లాల్ మాజీ ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు, మండల ప్రధాన కార్యదర్శిలు జాటోత్ యుగేందర్ బాదావత్ సురేష్ నెల్లికుదురు మండల బీజేపీ సీనియర్ నాయకులు తోట రమేష్ తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- పట్టించుకోని అధికారులు
- నెలలు గడుస్తున్న అదే తీరు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు
- పత్తా లేని మిషన్ భగీరథ అధికారులు

తరిగొప్పుల నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంటే దీనికి భిన్నంగా తరిగొప్పుల మండలంలో మిషన్ భగీరథ నీరు సుమారు మూడు నాలుగు గంటలు పైపులైన్ ద్వారా గత నెల రోజుల నుంచి వృధా మంచినీరు పోతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు మండల కేంద్రం నుండి జనగాం వెళ్లే రహదారిలో కమ్మరిపేట వద్ద పాఠశాలలో ఉన్న ట్యాంకు వద్ద ప్రతినిత్యం ఉదయం 3:00 నుంచి 6 గంటల వరకు వృధాగా పోతున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల మండల ప్రజలు అధికారుల తీరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మండలంలోని కొన్ని ప్రాంతాల్లో అయితే ఐదు





నిమిషాల నుంచి మిషన్ భగీర నీరు రాదు అలాంటి నీరు గంటల తరబడి వృధాగా పోతుంటే అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని నీరు వృధాగా పోకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పల్లెల్లో ప్రాణాలు తీస్తున్న నాటు సారా

- అధికారుల కళ్ల ముందే అక్రమ తయారీ
- అమ్మకాల యాధృచ్ఛిక దందా





ఆత్మకూరు నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ నాటు సారా తీరని దాహంలా మానవ ప్రాణాలను లాగేస్తోంది. చవక ధరకు సులభంగా లభిస్తుందన్న కారణంతో పేద ప్రజలు నకిలీ మద్యం సేవించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం అయితే చాలు గల్లీల్లో గ్లాసులు మోగుతాయి. పలు పల్లెల్లో సాయంత్రం మొదలైన వెంటనే నాటు సారా విక్రయం ఊహించని రీతిలో పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.వృద్ధులే కాదు, యువత కూడా నాటుసారాకు బానిసలవుతుండటంతో కుటుంబాల్లో కలహాలు, అప్పులు, ఆరోగ్య సమస్యలు నిత్యకృత్యంగా మారిపోయాయని “ఇంటి సంపాదన అంతా మద్యం దుకాణాలకే పోతుంది. పిల్లల చదువు, కుటుంబ శాంతి అన్నీ నాశనమవుతున్నాయి . అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

- తెలంగాణ అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి





హనుమకొండ, నవంబర 16, మేజర్ న్యూస్, అధైర్య పడవద్దు అండగా ఉంటామని తెలంగాణ అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ కు చెందిన వసుమతి రెడ్డి మృతి చెందగా ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ధర్మసాగర్ కు చెందిన రావుల రజిత మృతి చెందగా వారి యొక్క దశదిన కర్మ కార్యక్రమంలో జంగా రాఘువ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్

- అనంతరం ఆశ వర్కర్లకు కుర్చీల పంపిణీ కార్యక్రమం







పాలకుర్తి నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ,డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు సౌజన్యంతో, పాలకుర్తి గౌరవ శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్ మరియు ఆశ వర్కర్లకు కుర్చీల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ నరేష్ మరియు డాక్టర్ హరిత పర్యవేక్షణలో, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో 100 మందికి ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్, బీపీ పరీక్షలు నిర్వహించి, వారికి తగిన వైద్య సూచనలు, సలహాలు అందించడం జరిగింది.తదుపరి, పాలకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌లో నిర్వహిం చిన ఆశ వర్కర్ల కుర్చీల పంపిణీ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ అధ్యక్షత వహించారులి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యులు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధి, ఆరోగ్య సేవల ప్రాముఖ్యతపై మాట్లాడి, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ప్రేమతో పలకరించాలి, ఓపికగా వినాలి, వారి సమస్యలను అర్థం చేసుకుని సేవ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం ఎర్రబెల్లి రాఘవరావు సహకారంతో కుర్చీలను, మెడికల్ ఆఫీసర్ డా. సిద్ధార్థ్ రెడ్డి గసమక్షంలో ఆశ వర్కర్లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ చైర్మన్ శ్రీమతి మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, లయన్స్ క్లబ్ సెక్రటరీ దేవసాని కృపాకర్, ట్రెజరర్ పబ్బా సంతోష్, లయన్స్ సభ్యులు నంగునూరి రవీందర్, పన్నీరు సారంగపాణి, జోడు యాకన్న, పి. జైపాల్ రావు, ఎండీ. అబ్బాస్ అలీ, వీరమనేని సోమేశ్వర్ రావు, వర్రే వెంకన్న, గజ్జి సంతోష్, ఏ. రణధీర్, రాపాక సోమశేఖర్, సుదర్శన్, మామిండ్ల శోభన్, రాపాక రమేష్, బజ్జూరి వేణుగోపాల్, చారగొండ్ల రవికుమార్, మహంకాళి వేణుకుమార్ ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది,పాల్గొన్నారు.

## బిర్లా ఐలయ్యకు ఘన స్వాగతం పలికిన కళ్లెం శైలజ రమేష్



బచ్చన్నపేట నవంబర్ 16మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల గ్రామంలో తెలంగాణ అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో భాగంగా ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కి ఘన స్వాగతం పలికిన బచ్చనపేట మండల యువజన నాయకులు కళ్లెం శైలజ రమేష్ ఘన స్వాగతం పలికారు విగ్రహావిష్కరణలో చిన్న రామన్ చెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూనె ముంతల బాపు గౌడ్,డీలర్ మగలపెల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గుడీకందుల యాదగిరి,మడలొజు కృష్ణ మూర్తి, కంత్రి రవి,కంత్రి భాగ్య, యవల్ల భాగ్య, తదితరులు పాల్గొన్నారు..

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి

## - ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య
## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





బచ్చన్నపేట నవంబర్ 16 మేజర్ న్యూస్( సూర్య ) తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలం చిన్న రామంచర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని వారు కురుమ సంఘం జిల్లా రాష్ట్ర జిల్లా నేతలు ఎగ్గే మల్లేశం, క్యామ మల్లేశం లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కేమిడి కనకరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గుండెను ఎదురుగా పెట్టి పోరాడిన మహా యోధులు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు అంకితభావంతో ముందుండి పోరాటాలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గ్రామాల్లో కొమురయ్య విగ్రహలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. అమరవీరుల స్మరించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ట్యాంక్ బండ్‌పై విగ్రహం పెట్టాలన్నారు. పాఠ్య పుస్తకాల్లో చరిత్ర ముద్రించాలన్నారు. కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, పలు పార్టీ నేతలు ఇర్రి రమణా రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్, నాయకులు బి. సిద్ది లింగం. సెవెల్లి సంపత్, మల్లారెడ్డి, జంగిటి విద్యనాథ్, పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, నల్ల నాగుల వెంకటేశ్వర్లు, ఖలీల్ బేగం, బేజాడి బీరప్ప, హరీష్, చౌదర్పల్లి కుమార్, రాజు, ఆయిల్ మల్లయ్య, కిష్టయ్య, సిద్ధారెడ్డి, స్వామి, రాజు గౌడ్, సిద్ధులు, కేమిడి కనకరాజ్, బాపురెడ్డి, రవి, పాపయ్య పాల్గొన్నారు.


# పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

## - స్లాబ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు గొల్లపల్లి



నెల్లికుదురు నవంబర్ 16 మేజర్ న్యూస్( సూర్య) పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన శీలం అమృత అశోక్ లకు మంజూరైన ఇంటికి స్లాబ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి స్లాబ్ ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి 35 నూతన ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వివిధ దశల్లో పూర్తయిన ఇండ్లకు రెండు మూడు వారాలలోగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులుబెల్లి నరసయ్య, సొసైటీ డైరెక్టర్ మద్దెల సమ్మయ్య, ఆవుల వెంకన్న, రవీందర్, మాదరి ప్రశాంత్, రామగిరి అశోక్, గొల్లపల్లి వెంకన్న, పగిడిపల్లి రాములు, మద్దెల లక్ష్మయ్య, శీలం వెంకన్న, రామగిరి వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దంపతులు







హనుమకొండ, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య : శ్రీ భద్రకాళి అమ్మవారిని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చైర్మన్ కు ఘన స్వాగతం పలికారు.

# కార్తీక మాస మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,
## - మహా రుద్రయాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి







పరకాల, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య : కార్తీక మాస మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17 సోమవారం(నేడు) నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీరు, ఫైర్ సేఫ్టీ, అన్నదానం వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకు ముందు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహా రుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ ,మహా రుద్రయాగ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





వరంగల్ టౌన్, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామ నివాసి మొట్ల శిరీష – కిషన్ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన 5 లక్షల ఆర్థికసహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. ఆదివారం కొత్త గృహానికి నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజులి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పేద కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీలలో పర్యటించి అంతర్గత రోడ్లు డ్రైనేజీ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కలనే నిజం అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి," అన్నారు. అలాగే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గృహ ప్రవేశం చేసిన శిరీష–కిషన్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుడా చైర్మన్



హనుమకొండ టౌన్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : పాఠశాల విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం హనుమకొండ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ ను మంజూరు చేసిన సందర్భంగా తాత్కాలికంగా హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ స్కూల్ ను పశుసంవర్ధక, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర క్రీడల సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్ గార్లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం జెఎన్ఎస్ లోని బాలుర హాస్టల్ లో విద్యార్థులకు సరిపడా రూమ్స్, టాయిలెట్స్, వాటర్ ఫెసిలిటి, బెడ్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల శివారులో కుడా కి చెందిన 20ఎకరాల భూమిలో స్పోర్ట్స్ స్కూల్ శాశ్వత బిల్డింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే. ఆర్. నాగరాజు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, బల్దియా కమిషనర్, మేయర్ శ్రీమతి చాహత్ బాజపేయ్, గుండు సుధారాణి గార్లు, కమిటీ సభ్యులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, హనుమకొండ డివై ఎస్ వో అశోక్ కుమార్, వెంకటేశ్వర్ రావు, రవి కుమార్, జిమ్నాస్టిక్ కోచ్ దేవిక, రెజ్లింగ్ కోచ్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు. 2025–2026 సంవత్సరానికి గాను 40మంది బాలురు 40మంది బాలికలను కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేసి 11 క్రీడలైన అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్, రేజ్లింగ్, హ్యాండ్ బాల్, వాలిబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, టెన్నిస్, క్రికెట్ క్రీడల్లో శిక్షణ ఇస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే నాయిని







హనుమకొండ టౌన్, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ పశ్చిమ నియొజకవర్గంలోని హన్మకొండ ప్రాంతంలోగల ప్రభుత్వ పాఠశాలను ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగ విద్యార్దులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మద్యహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యత సదుపాయల గురించి విద్యార్దులను అడిగి తెలుసు కున్నారు, విద్యార్దులకు అందిస్తున్న అహరంలో తప్పని సరిగ నాణ్యత లోపం లేకుండా చూడాలని పాఠాశాల సిబ్బందికి తెలిపారు. ఈ సందర్బంగా పాఠాశాలలొ ఎర్పాటు చేసిన విజ్ఞన శాస్త్ర ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు, విద్యార్థుల నైపుణ్యాన్ని అభినందించి ఇలాంటి ప్రతిభ ఉన్నా విద్యార్దులను ప్రోత్సాహించాలని వీరికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహయ సహకారాలు అందించాడానికైన సిద్దంగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తో పాటు జిడబ్ల్యూ ఎం సి ఫ్లోర్ లీడర్ తోట వెంకటెశ్వర్లు, మాజీ కార్పోరేటర్ అబుబకర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే



హనుమకొండ టౌన్, నవంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య : హన్మకొండ జిల్లా జె ఎన్ ఎస్ స్టేడియం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర క్రీడా మరియు యువజన సర్వీసులు, పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి వాకటి శ్రీహరి ని ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మడికొండ జంక్షన్ నందు పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సవరణ చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళ్ళితే రాష్ట్రంలో అగ్గి రాజేస్తాం

**- బీసీ బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వకుంటే జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతం**
**- హన్మకొండలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం లో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**




హనుమకొండ టౌన్, నవంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య, హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అమర వీరుల స్థూపం వరకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీకి రిటైడ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే రిజర్వేషన్ల సాధన ప్రక్కన పెట్టి పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ల తో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లుతాం అనడం ద్వారా కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీ కి పుట్టగతులు ఉండవని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల అఖిలపక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్ళి ఉద్యమించాలని అన్నారు. అలాగే కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అనుకూలంగా స్పందించి రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీజేపీ పార్టీ కి జూబ్లీహిల్స్ ఫలితలే పునరావృతం అవ్వుతాయి అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ విజయం కాదని, అది ముమ్మాటికీ బీసీల విజయమే అని అన్నారు. రాష్ట్రము లో బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఏ పార్టీ అయ్యేతే బీసీలను విస్మరిస్తాయే ఆ పార్టీకి తప్పకుండ గుణపాఠం చెప్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలో పోటీ ప్రధాన పార్టీల మధ్య ఉండదని, బీసీ వర్సెస్ ఓసీల మధ్య నే ఉంటుంది అని అన్నారు. ర్యాలీలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, బోనగాని యాదగిరి గౌడ్, ఫైన్ కుమార్ యాదవ్, డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, బచ్చు ఆనందం, అరేగంటి నాగరాజు, భీమగాని యాదగిరి, చంద్రమౌళి, జగన్, పెరు అనిల్, రవి మధు, ప్రతాప్, తెల్ల సుగుణ, కిషోర్, రమేష్, హైమావతి, మౌనిక,ప్రమోద,మానస పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య, జనగామ జిల్లా- హైదరాబాద్ జాతీయ రహదారి రక్తమోడింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ శివారులో ఆదివారం తెల్లవారు జామున ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న లారీ ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు ప్రయాణికులు అక్కడి కక్కడే మృతి చెందగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన 'రాజధాని' ఎక్స్‌ప్రెస్ బస్సు హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. నిడిగొండ వద్ద జాతీయ రహదారిపై అజాగ్రత్తగా ఆపి ఉంచిన ఇసుక లారీని బస్సు వేగంగా ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి బస్సు ఎడమవైపు భాగం పూర్తిగా నుజ్జునుజ్జై ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్య క్తులు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణి కులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న రఘునాథపల్లి పోలీ సులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహా యక చర్యలు చేపట్టారు. ధ్వంసమైన బస్సులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను బయటకు తీసి, మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలి ంచారు. ఈ ప్రమాదం కారణంగా వరంగల్-హైదరాబాద్ జాతీయ రహ దారిపై కొద్దిసేపు భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు క్రేన్ల సహాయం తో ధ్వంసమైన వాహనా లను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పున రుద్ధరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేపట్టారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 5025 కేసులు పరిష్కారం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




హనుమకొండ, నవంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 1011, ఈ పెట్టి కేసులు 1281, డ్రంకెన్ అండ్ డ్రైవ్ , మోటార్ వెహికల్ చట్టం కేసులు 2533, సైబర్ కేసులు 200 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 89,43,506 రూపాయలు బాధితులకు అందజేయాలని కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ కు సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ మహానగరాన్ని డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేశారు

**- తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ**

హనుమకొండ టౌన్, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య, సౌరాష్ట్రంలో అధికారం చేపట్టిన గత పాలకులు వరంగల్ మహా నగరాన్ని డల్లాస్ చేస్తానని నమ్మబలికి ఖల్లాస్ చేసి జిల్లాను అన్ని విధాల విధ్వంసం చేసి అభివృద్ధిని అడ్డుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై తీవ్రంగా ధ్వజమెత్తారు. దాదాపు 1300 సంవత్సరాల ఉన్నత స్థాయి చారిత్రక నేపథ్యం, 10 వేల మందికి ఉద్యోగం కల్పించిన ఆజంజాహి మిల్లు, 10 వేల మంది పేద మహిళలకు ఉపాధి కల్పించిన బీడీ పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, ఆసియాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్, తెలంగాణ ఉద్యమ సారథ్యం కలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాను రాజకీయ, ఆర్థిక, కాంట్రాక్టు వ్యాపార మొదలగు స్వప్రయోజనాల కొరకు ముక్కలు చెక్కలు చేసి, జైలు భూములను తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయల అప్పులు వరంగల్ ప్రజల నెత్తిన మోపి అభివృద్ధిని అడ్డుకున్న గత పాలనలో దగా పడి, నయవంచనకు అవమానానికి, దగా పడి విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. పదిమంది శాసనసభ్యులను ఎన్నుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారని, ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఎలాంటి తత్సారం చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ముందే వరంగల్ మహా నగరాన్ని ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి జిల్లా మంత్రులను, ఎమ్మెల్యేలను ఎంపీలను ఇతర ప్రజాప్రతినిధులను అభ్యర్థించారు. ప్రత్యేక రాష్ట్రం సాధించడానికి మలిదశ ప్రారంభం నుండి సారథ్యం వహించిన వరంగల్ జిల్లాకు ఇంతవరకు న్యాయం జరగలేదని బదులుగా కక్షతో విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 73 సంవత్సరాల నుండి తెలంగాణ ప్రాంత అభివృద్ధి అంటే కేవలం హైదరాబాదు నగరం అభివృద్ధిగా మారిపోయిందని ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని విస్మరించరాదని అన్నారు. హనుమకొండ బాలసముద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణతో పాటు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక కోఆర్డినేటర్ సోమ రామమూర్తి, విశ్రాంత అధ్యాపకులు,బాబురావు, ధర్మేంద్ర వ అధ్యాపకులు, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంఘాన్ని మల్లేశ్వర్ ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, పల్లపు సమ్మయ్య రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు , రాచకొండ ప్రవీణ్, తెలంగాణ రైతు సంగం అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ చాపర్తి కుమార్ గాడ్గే పాల్గొన్నారు.

